
KAPAALA DURGAM (Children's Folk Novel)
by DASARI SUBRAHMANYAM
కపాల దుర్గం
జానపద నవలా సమ్రాట్
దాసరి సుబ్రహ్మణ్యం
కపాల దుర్గం
దాసరి సుబ్రహ్మణ్యం

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 12. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 13. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 15. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 22. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 26. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 29. | **తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 31. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 32. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 34. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **దాసరి సుబ్రహ్మణ్యం కథలు** | 39 కథలు | . . . | రు. 180-00 | రు. 160-00 |
| 38. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 39. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 41. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 42. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 40. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | **ఒకే ఒక్క మిథునం** *(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 39. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SSAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.**
DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'.

వాహిని బుక్ ట్రస్ట్

సంపుటి : 11
సంచిక : 11
ఫిబ్రవరి : 2012

# రచన ఇంటింటిపత్రిక

231

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : ముక్కోతి కొమ్మచ్చి :: చిత్రకారుడు : బాపు

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : పురేయ్ ! మళ్లీ నేనేరా...
ముళ్లపూడి వెంకటరమణ 37

## కథలు

తెలివి ఒకింత - తాడికొండ కె. శివకుమారశర్మ 7
మై'మరపు' - నండూరి శ్రీనివాస్ 22
అనగనగా ఒక మంచి కథ :
మ్యూజియంలో మ్యూజింగ్స్
- రుద్రాభట్ల నరసింగరావు 39
ఏం చెప్పాలి? - వై.రుక్మిణీదేవి 43
కథాపీఠం కథ : రొట్టెలు - ప్రతాప రవిశంకర్ 46
విడాకులాట - శ్రీమతి కొఠారి వాణీచలపతిరావు 51
జీవితం ఒక ఉత్తుంగ జలపాతం
- పాండ్రంకి సుబ్రమణి 55
గొంగళి పురుగులు - అత్తలూరి నరసింహారావు 59
నాకొక కోడలు కావలెర - గోవిందరాజు చక్రధర్ 64
అనువాద కథ : చేయూత
గుజరాతీ : ఘనశ్యామ్ దేశాయ్
తెలుగు : పాలెపు బుచ్చిరాజు 80

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

## సీరియల్ రచనలు

కుజుడి కోసం - డాక్టర్ చిత్తర్వు మధు 12
పిల్లకోతి కిచకిచలు - వై. శేషతల్పశాయి 29
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 91
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 94

## ప్రత్యేక రచనలు

రమణ సాహిత్య పరామర్శ
- శ్రీరమణ 78
రమణీయ రమణాయణం - 'ముక్కోతి కొమ్మచ్చి'
- వసుంధర 94

## శీర్షికలు

ఉత్తరరచన 6
పజిలింగ్ పజిల్-231 నిర్వహణ : సుధామ 8
అమృతవర్షిణి - డా॥ కె.వి.రమణ 50
సాహితీ వైద్యం - వసుంధర 70
రచనాసమీక్ష - పి.వి.ఆర్. 88

వచ్చే సంచికలో .....

'జ్యోతి' పిల్లకోతి కిచకిచలు - ముక్తాయింపు!

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
*సంపాదకుడు*
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

కాలచక్రంలో ఒక సంవత్సర కాలం క్షణంలో కోటానుకోట్ల వంతు అనుకుంటే అది మానవ జీవితంలో సుదీర్ఘకాలమే అవుతుంది మరి!

భువిలో –

పిల్లలున్నంత కాలం బుడుగు సీగానపెసూనాంబలుంటారు.

యువతీయువకులున్నంత కాలం రాధా గోపాళంలుంటారు.

ఆకలి ఉన్నంత కాలం ఆనందరావుంటాడు.

మహరాజులున్నంత కాలం యువరాజులుంటారు.

రాజకీయ నాయకులున్నంత కాలం కాంట్రాక్టరుంటాడు.

అప్పు ఉన్నంత కాలం అప్పారావుంటాడు.

తెలుగు భాష ఉన్నంత కాలం *'ఓ ఫై ఉందా?'* ; *'జాటర్ డమాల్'* ; *'ప్రైవేటు చెప్పడం'* లాంటి నుడికారాలు సజీవంగా ఉంటాయి.

రామాయణ మహాకావ్యం ఉన్నంత కాలం *'శ్రీరామరాజ్యం'* దృశ్య కావ్యానికి చివరిసారిగా భాష్యం చెప్పిన ముళ్లపూడివారుంటారు.

అయినా –

ఆయన తను సృష్టించిన జీవమున్న పాత్రల సరసన తానూ ఒక సజీవ పాత్రగా రూపాంతరం చెందడం అభిమానులకు గరళమే అయింది.

అందుకే అన్నారేమో మనిషి ఉనికి ఒక జీవితకాలం మాత్రమే అని!

**231**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



డిసెంబర్ 'రచన' ముఖచిత్రం చూడ గానే 'ఆహా!' అన్పించింది. ఒక్కసారిగా 'జ్యోతి'ని సింహావలోకనం చేసుకున్నాను. లోపలి పేజీల్లోని 'కృష్ణసంచిక' ('జ్యోతి' మినీ పత్రిక అందామా!) చదువుతుంటే ఆనాటి 'జ్యోతి' లోని శీర్షికలన్నీ జ్ఞాపకం వచ్చాయి. 'జ్యోతి' మాసపత్రిక కోసం ఎంతగానో ఎదురుచూసే దాన్ని. ముఖ్యంగా యద్దనపూడి వారి సీరియల్ లాంటివి ఎంతో ఆకట్టుకునేవి.

డిసెంబర్ 'రచన'లోని కథలన్నీ ఆసక్తిదాయకంగా వున్నాయి. 'జనరంజని', 'మ్యావ్' కథలు ఆలోచింపచేస్తే, 'గెలుపు' (మినీ కథ) ఒకటికి రెండుసార్లు చదివించింది. చిట్టెన్‌రాజుగారి 'ఘంటసాల – కంఠశోష' హాస్యంతో కూడిన నిజాల్ని – ముఖ్యంగా అమెరికాలో మన గాయకులు – కేవలం గాయకులే కాదు, ప్రవచనాలు చెప్పే పండితులకు తమ కార్యక్రమాల్ని ఎలా ఏర్పాటు చేస్తారో, వాటి కోసం పడే కష్టనష్టాల్ని – నవ్వుతూనే కళ్లకి కట్టించారు. పాఠకులకు ఏదైనా పోటీ, (కేవలం పజిలింగ్ పజిల్ మాత్రమే కాక) మరోటి నిర్వహిస్తే బాగుంటుం దేమో! ఆలోచించండి!

*– వేదుల పార్వతి (హైదరాబాదు)*

దాదాపు పాతికేళ్ళ క్రితం మా మిత్రుడు ఒకతను ఇక్కడ ఉద్యోగానికి రాజీనామా చేసి అమెరికాలో సెటిల్ అవటానికి వెళ్లాడు. మనదేశంలో రోడ్డు దాటటానికి బాటసారులు ముందుగా కుడి పక్కకి చూసి ఆ తరువాత ఎడమ పక్కకి చూడాలి. అయితే అమెరికాలో వాహనాలు రోడ్డుకి కుడి పక్కన నడుపుతారు కాబట్టి అక్కడ ముందుగా ఎడమ పక్కకి చూడాలి. అయితే మా మిత్రుడు ఇక్కడ అలవాటయిన విధంగానే ప్రవర్తించటంవల్లనేమో రోడ్డు దాటుతూ కారు కింద పడి పాపం ప్రాణం కోల్పోయాడు. మన అలవాట్లని, ఆచారవ్యవహారాలని చుట్టూ ఉన్న పరిస్థితుల బట్టి మార్చుకోవటం మంచిది కదా!

కింద కూర్చుని విస్తట్లో భోజనం చేసే రోజుల్లో కొంతమందికి మాత్రమే అలవాటున్న ఔపోశన పట్టటాన్ని 'వేదభూమి' కథలో ముఖ్యపాత్రధారి ద్వారా గ్లామరైజ్ చేయవలసిన అవసరం ఏమిటో నాకు అర్థం కాలేదు. కొన్ని విషయాల వెనక ఆ కాలానికి సరిపోయే సైంటిఫిక్ రీజనింగ్ ఎంత ఉన్నా కాలం చెల్లిన వాటిని విడనాడక పోవటం, వాటిని ప్రశంసిచటం, వెనక్కి మళ్ళటానికి ఉత్సాహం చూపించటమే అవుతుంది.

(ఇంద్ర లోకంలో పురుగులు, నూకలు ఏరుకునే) చిన్నపిట్ట, యమధర్మరాజు కథ నుంచి చిన్నపిల్లలు నేర్చుకోగలిగే నీతి ఏమిటి? .... నిజానికి అలాంటి కథే బాగ్దాద్ బాస్రా నగరాల మధ్య మృత్యు దేవత తిరిగినప్పుడు జరిగినట్లు చాలా రోజుల క్రితం 'చందమామ'లో చదివినప్పుడు ఇదే సందేహం కలిగింది. ఈ కథనీ, ఈశ్వరుడు– శనీశ్వరుడి కథనీ జాతకాలు, జ్యోతిషాల వ్యాపారం ద్వారా ధన లాభం పొందేవారు తప్ప నిజమయిన ఆధ్యాత్మికవాదులు, దైవభక్తులు ఎలా నమ్ముతారో నాకు సందేహంగానే ఉంటుంది. శివుడి ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదని ఒకపక్క చెబుతూనే ఇంకోపక్క ఇలాంటి కథలలో శివుడిని అమాయకుడిగా చిత్రీకరించటం ఏమిటో?! 'మన చేతిలో ఏం లేదు జరగాల్సిన దాన్ని మనం ఆపలేం' అన్న నీతిని ఈ రెండు కథల ద్వారా చిన్నపిల్లలు నేర్చుకునే ప్రమాదం పుష్కలంగా ఉంది కదా!

ఇంతకంటే పెద్ద ప్రమాదానికి దారితీసే మిథ్యా శాస్త్రీయ వాదం చేశారు రచయిత్రి. పౌర్ణమి అమావాస్యలకి సముద్రంలో ఆటుపోట్లు ఎక్కువ అవుతాయి నిజమే! సముద్రం పైనే ప్రభావం ఉన్నప్పుడు మనిషిపైన ఎందుకు ఉండకూడదు అన్న వ్యాఖ్య కామేశ్వరిగారి లాంటి సీనియర్ రచయిత్రి ద్వారా రావటం నిజంగా దురదృష్టకరం. ఓ గ్లాసు నిండా నీళ్లు.... ఎంత నిండా అంటే ఇంకో చుక్క వేస్తే నీరు ఒలుకుతుంది అన్నంతగా... పోసి పౌర్ణమినాడుగాని, అమావాస్యనాడుగాని చూడండి. ఆ గ్లాసులో ఆటుపోట్లు కాని అంతకు మునుపు లేని చలనాలు కాని కనిపిస్తాయా?... సందేహం ఉన్నవారు ఉప్పునీళ్ళతో అయినా ప్రయోగం చేయండి. గ్లాసులో నీళ్ళు నిశ్చలంగా ఉంటాయి.... పౌర్ణమి, అమావాస్యల ఎఫెక్ట్ ఎలా మాయమయింది?... గ్లాస్‌లోనే కాదు బకెట్లలో, తొట్టెలలో, చిన్న చిన్న తటాకాలలో ఈ ఆటుపోట్లుకాని, అమావాస్య పౌర్ణమిల ద్వారా ప్రేరేపించబడ్డ చలనాలుకాని కనబడవు. తార్కికంగా అది అర్థం చేసుకుంటే 'ఇక మనుషులపైన ఎందుకు ఉండదు?' అన్న లాంగ్ ప్లస్ హై ప్లస్ బ్లైండ్ జంప్‌తో అవసరమే ఉండదు. భారతీయ సంస్కృతి గురించి ప్రపంచానికి చాటి చెప్పిన వివేకానందుడు *'జ్యోతిషం, గ్రహాల ప్రభావంపైన భారతీయులకి ఉన్న మూఢనమ్మకాలే వారి పురోభివృద్ధికి ఆటంకంగా నిలిచాయి'* అని చెప్పాడు. చదువుకున్న ఎందరో నమ్మే ఇలాంటి మూఢనమ్మకాలని ఇలా సూడో సైంటిఫిక్ రీజనింగ్‌తో జస్టిఫయి చేసుకుంటూ చదువురాని వారు పాపం బాణామతులని నమ్మితే జాలిపడటం హాస్యాస్పదం కాదా!

భర్తృహరి సుభాషితాలలో, వేమన పద్యాలలో ఈనాటికీ పనికి వచ్చే నీతులు చాలానే ఉన్నాయి. వాటిని నేర్చుకుంటే మంచిదే! కాని అలా నేర్చుకునేందుకు అర్థంకాని భాషలో పద్యాలని శ్లోకాలని బట్టీపట్టనక్కరలేదేమో కదా! ఈ కథ గురించి కవనశర్మగారు లాంటివారు ఏమనుకుంటున్నారో తెలుసుకోవాలని ఉంది.

*– కె.వి.యల్.యన్.ప్రకాశ్ (హైదరాబాద్)*

జనవరి, 2012 'రచన' ఇప్పుడే అందింది. నాకు ఎంతో ఇష్టమైన అలనాటి వత్రిక – ఆంధ్రపత్రిక, ఆంధ్ర సచిత్ర వార వత్రిక, భారతి సాహిత్య మాస పత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారి శతజయంతి ప్రత్యేక సంచికగా మీరు అందించడం నాకు చాలా ఆనందాన్ని కలిగించింది. మా అమ్మగారు

# తెలివి యొకింత...!

తాడికొండ కె. శివకుమార శర్మ

**మా**మయ్యకు నడమంత్రపు సిరి అబ్బిందని శేఖరానికి తెలుసు – ఎంతైనా మేనమామ కదా! అది ఏ బాగా డబ్బున్న చుట్టమో పోయేముందు రాసిన వీలునామా వల్ల కాదు, ఏ లాటరీ గెలవడం వల్లనో కాదు. అప్పటిదాకా కుంటుతూ, దేకుతూ వస్తున్న ఆయన బిజినెస్ కాస్తా పట్టిందల్లా బంగారం అవుతున్న స్థితి కొచ్చేసింది.

'దీనికి కారణం నువ్వు పంపిన ఈ-మెయిలేరా' అంటాడాయన.

ఆ ఈ-మెయిలేమిటో శేఖరానికి బాగానే గుర్తుంది.

అదొక చెయిన్ లెటర్.

అయితే, అన్ని చెయిన్ లెటర్లూ, 'నువ్వు దీన్ని ఇంకో పదిమందికి పంపకపోతే నీకు కీడు జరుగుతుంది' అన్న సందేశాన్నిస్తే, మామయ్య చెప్పిన దాంట్లో మాత్రం, 'దీన్ని ఇంకో పదిమందికి పంపు, నీకు మేలు జరుగుతుంది' అని వుంది.

అలవాటుగానే దాన్ని తన ఈ-మెయిల్ అడ్రస్ లిస్టులో వున్నవాళ్ళందరికీ ఫార్వర్డ్ చేశాడు. కానీ, అతనికి తెలిసినవాళ్ళందరిలో ఆ మేలు జరిగింది మాత్రం ఒక్క అతని మామయ్యకే!

ఇదెలా సాధ్యం? అందుకే అడిగాడు మామయ్యని – 'నువ్వెంతమందికి దాన్ని ఫార్వర్డ్ చేశావు?' అని.

మామయ్య నవ్వి, 'సంస్కృతంలో, *పుస్తకం వనితా విత్తం పరహస్త గతం గతః* – అని ఓ సామెత వుంది, నువ్వు విన్లేదా?' అని అడిగాడు.

'విన్నాను, అయితే?...'

ఆ సామెతకీ, తన ప్రశ్నకీ మధ్య సంబంధమేమిటో శేఖరానికి అర్థంకాలేదు.

'నువ్వు పంపిన ఈ-మెయిల్లో వున్నది కొల్హాపూర్ మహాలక్ష్మి ఫోటో. ఆవిణ్ణి మా యింటి నుంచీ బయటకు ఎందుకు పంపిస్తానూ? మా యింట్లో పెద్ద ఫోటో కట్టించి పెట్టాను – నువ్వు చూళ్ళేదా?'

ఆ ఈ-మెయిల్ ఫార్వర్డ్ చేసినవాళ్ళందరికీ మేలు ఎందుకు జరగలేదో శేఖరాని కప్పుడు అర్థమయింది. ✪




ఆంధ్ర వార పత్రికలో ఆ రోజుల్లో శ్రీ సూరంపూడి సీతారాంగారి అనువాదంతో వచ్చిన అలెగ్జాండర్ డ్యూమాస్ 'కౌంట్ ఆఫ్ మాంట్ క్రిష్టో' ఎంతో ఆసక్తిగా చదివేవారు. తరువాత ఆంధ్ర గ్రంథమాల పుస్తక రూపంలో ప్రచురించిన ఆ నవల తెప్పించుకొని ఎన్నో సార్లు చదివేవారు. రెండు భాగాలుగా వెలువడిన ఆ నవల ఇప్పటికీ మా అమ్మగారి సంతకంతో నా దగ్గర పదిలంగా వుంది. అలానే మేము కూడా టామ్ సాయర్, హకల్బెరీ ఫిన్, రెండు మహానగరాలు (Tale of Two Cities), ఘంటారావం (Hunchback of Notredam) అనువాదాలు చదివేవాళ్ళం. శ్రీ నండూరి రామమోహనరావు, విశ్వాత్ముల నరసింహమూర్తి అనువాదాలు, పంచతంత్రం బొమ్మల కథలు ఆంధ్ర-వారపత్రిక ద్వారానే చదివే అవకాశం మాకు చిన్నవయసులోనే కలిగింది. ఇక బాపు బొమ్మలు, ముళ్ళపూడి వెంకటరమణగారి ఎన్నో రచనలు – బుడుగు, చిచ్చుల పిడుగుతో సహా చదివే అదృష్టం కలిగింది. శ్రీశంభుప్రసాద్‌గారి గురించి ఎన్నో విశేషాలు, ఫోటోలు మాకు అందించినందుకు ధన్యవాదాలు. కార్టూనిష్టులకు, చిత్రకారులకు శ్రీ శంభుప్రసాద్ తమ పత్రిక ద్వారా ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చారు. నా మొదటి కార్టూన్ ఆంధ్ర-వారపత్రికలోనే వచ్చింది.

– మట్టెగుంట వేంకట అప్పారావు

(సురేఖ) (రాజమండ్రి)

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

పాఠక మహాశయా! ఈ నెల

## కథా-కమామీషూ

'కథా....' అంటూ ఎన్నో అపురూపమైన కథలను అందించారు.

ఆ కథలు ఒక ఎత్తయితే ఆ కథలకు బాపుగారు వేసిన రేఖా చిత్రాలు మరో ఎత్తయిన ఎత్తు!

ఆ అవకాశం రాని రచయిత లెందరో ఆ అదృష్టం వరించిన కథకులను తల్చుకుని ఇప్పటికీ అసూయ పడడం కద్దు!

అందులో నాకూ మినహాయింపు లేదు. ఒక్క 'విశాల' కథకు తప్ప మరో కథకు ఆ అదృష్టం కలుగలేదు.

అలాంటి కొన్ని వందల రేఖాచిత్రాలలో 'మ్యూజియంలో మ్యూజింగ్స్' (అక్టోబరు,1963) కథకి వేసిన చిత్రంలోని అద్భుతమైన వాతావరణ చిత్రణ ఆకట్టుకుంటుంది. చిత్రం అంతర్భాగంలో రామచంద్రరావు పెళ్లయి ఇంకా ఒకటికాని భార్య సీత రాసిన ఉత్తరానికి ప్రియుడు ప్రేయసికి రాస్తున్న చందాన జవాబును దీపం బుడ్డీ వెలుగులో రాసుకుంటూ ఉండడం దృశ్యాదృశ్యంగా గోచరిస్తూంటూంది. కథకుని ఊహకు అందని కోణం చిత్రకారుని రేఖకు అందడం వైచిత్రి!

'....కమామీషూ' అంటూ నిర్వహించిన శీర్షికలలో 'పఠాభి పన్‌చాంగము' – ఆ రోజుల్లో 'మన కోసం కాదేమో కొరుకుడు పడ్డం లే'దనిపించేది. ఆ తర్వాతి కాలంలో దాన్లోని సొబగులు అవగతమయి అలరించేయి.

ఈ 'కథా–కమామీషూ'ని 'రచన'లో చాలా ఏళ్ల పాటు 'కాపీ – రైటు హక్కు' ప్రకారం జబర్దస్తీగా హక్కుభుక్తం చేసుకోవడం రచనాభిమానులకు తెలిసిన విషయమే! మంచి ఎక్కడున్నా అనుసరించడం, అనుకరించడం భేషైన పనని మోడ్రన్ గిరీశం చెప్పేశాడే నాడో!

శ్రీశ్రీ 'పంచపదులు' వల్లెవేసుకుని మళ్ళీ మళ్ళీ అనుకునేందుకు వీలుగా ఉండేవి. అవి చదివి జీర్ణించుకోవడం ఓ ఎడ్యుకేషన్ అనుకునే వాళ్ళం.

పి.బి. శ్రీనివాయిస్ నిర్వహించిన 'స్వరలహరి'లో పన్నెండు మంది సంగీత స్రష్టలను విపులంగా పరిచయం చేసేరు. అవన్నీ పుస్తకరూపంలో వస్తే సంగీతాభిమానులకు పండుగే!

'ఆరుద్ర బాతాఖానీ'లోని 'అప్పుతచ్చులు' పద ప్రయోగం ఈనాటికీ ఆందరి నోళ్లలోనూ నానుతోందన్నది సత్యదూరం కాదుగదా!

'లెటరేచర్', 'ఒక విద్యార్థి సమస్త జీవులకు తానొక్కడై....' లాంటివి ఫీచర్స్ కాకపోయినా ఆకట్టుకునేవి – ఆహ్లాదపరిచేవి.

'జ్యోతి' సంచిక చేతికి రాగానే ఒకసారే చదవడం ఎప్పుడూ సాధ్యపడేది కాదు. కథలూ, కవితలూ, పఠాభి పన్‌చాంగము, స్వరలహరి లాంటివి కొంచెం బుర్ర దగ్గిర పెట్టుకునీ, మిగతావి బుర్రను రిలాక్స్ చేసుకొనీ చదవాల్సి వచ్చేది. ఖారమూ, తీపీ కలగలిపి ఒక్కసారే తినలేముగదా మరి!

(మరికొన్ని కిచకిచలు వచ్చే సంచికలో...)

# గొంగళి పురుగులు

"అమ్మో, పురుగులు, గొంగళి పురుగులు వచ్చేశాయండీ" అంటూ దూకుడుగా, కంగారుగా వచ్చింది మా పనావిడ అప్పాయమ్మ.

ఆవిడ రోజూ మా ఇంట్లోకి వచ్చేముందు, ఇంటి ముందున్న పూలతోటలోకి వెళ్లి, ఆ రోజు పూసిన రకరకాల పూలల్లో తనకి నచ్చిన పువ్వుని కోసుకుని, చేత్తో పుచ్చుకుని వస్తుంది. హాలులో కనిపించిన వాళ్లకి ఆనందంగా చూపించి, హక్కుగా తల్లో పెట్టుకుని ఇంటిపని మొదలు పెడుతుంది.

ఆ రోజు మా పూల తోటలో పువ్వుల్తోపాటు, గొంగళి పురుగులూ పూశాయి. ఆ వెరుధ్యాన్ని తట్టుకోలేక, తడబడుతూ మా పనావిడ ఆ విషయాన్ని ప్రకటించేసరికి మేం 'ఆరి నాయనా' అని మనసులో అనుకున్నాం. వెంటనే మా నాన్న ఆస్తమా జబ్బేసుకుని వేగంగా తోటలోకి వెళ్లటానికి బయలుదేరాడు. మా నాన్న కదలికల్ని చూసి మా అమ్మ కాస్త ఉత్సాహం తెచ్చుకుని ఆర్థరైటిస్ కాళ్లని వెంటేసుకుని కదలబోయింది.

ఈ ప్రమాదాన్ని నివారించటానికి నేను హాస్యాన్ని కాస్త తోడు తీసుకుని "ఇప్పటికే తోటకి పురుగుల జబ్బు పట్టుకుంది గదా! ఇంకా ఆస్తమా, ఆర్థరైటిస్ కూడా అంటుకుంటే తోట తట్టుకోలేదు గదా!" అని అనేసరికి నా ఆంతర్యాన్ని గ్రహించి నవ్వుకుంటూ ఆగిపోయారు.

తర్వాత నేను ఆఫీసుకి రెడీ అయిపోయి, ఇంట్లో అందరికీ వెళ్లొస్తానని చెప్పేసి, బయటకు వచ్చి పారిజాతం చెట్టు దగ్గరకు వెళ్లాను.

చెట్టు అంతా పూలతో ఘుమఘుమలాడుతోంది. పురుగుల్తో కిటకిటలాడుతోంది. చెట్టు కింద రాలిన పారిజాతాలు, పాకుతున్న పురుగులు, వెలుగు, చీకటిలా వున్నాయి. ప్రకృతిలోని ఈ వైవిధ్యాల్ని, వైరుధ్యాల్ని గమనిస్తే మనకి చాలా విషయాలు బోధపడతాయని పించింది. అప్పుడు ఆవేశాలకి, ఆందోళనలకి గురికామని అనుకున్నాను. కానీ తోట పరిస్థితి చూస్తే అలా అవకుండా వుండటానికి వీల్లేకుండా వుంది. ఇంకో పక్క ఆఫీసుకి వెళ్లాల్సిన టైం దగ్గర పడుతుండటం వల్ల, పురుగుల పని సాయంత్రం పడదామని వెళ్లిపోయాను.

నేను ఆ వెళ్లిపోయినాయన భార్యనండి. నా పేరు పద్మండి. మా ఆయన ఇంట్లో లేరు కాబట్టి, ఇంక నేను యజమాని పాత్రలో రంగప్రవేశం చేశాను. ఆ పురుగుల వివరాలు అడగటానికి మా అప్పాయమ్మని పిలిచాను. ఆవిడ పనీ వదిలేసి, చీర కుచ్చెళ్లూ వదిలేసి, చెంగు సరిజేసుకుని వచ్చీ రావటంలోనే నేను కెవ్వుమని ఒక్క గెంతుగెంతి, "గొంగళి పురుగు, గొంగళి పురుగు, భుజం మీద పాకుతోంది" అని అరిచాను.

"ఏంటమ్మా, అంత భయపడిపోయి నన్ను భయపెట్టేశారు. ఇంతకీ ఏ భుజం మీద పాకుతోంది?" అని అమాయకంగా అడిగింది.

"ఓసి పిచ్చి మొహమా! నీ భుజం మీదే పాకుతోంది" అని అనేసరికి ఆవిడ ఎగిరిపడి దులుపుకోవటం ప్రారంభించింది. దాంతో గొంగళి పురుగు కింద పడిపోయి, ఎటు వెళ్లాలో తెలియకుండా పాకుతోంది.

"ఉండండమ్మా దీని సంగతి నేను చూస్తాను"

"ఇదో, ఎలా చూస్తావు నువ్వు?"

"అలా నలిపవతల పారేస్తాను"

"అదే వద్దు. టైల్స్ ఫ్లోరంతా కంపు కంపు అవుతుంది"

"అయితే బక్కెట్టు నీళ్లు పోసి తుడిచేస్తానమ్మా"

"బక్కెట్ నీళ్ళా? అయినా ఎక్కడున్నాయి? నీళ్ళు లేని ఈ కలికాలంలో అదో దండగ, వద్దు"

"పోనీ, ఏదన్నా గట్టి పేపరు మీదకి ఎక్కించి అవతల పారెయ్యనా?"

"మళ్ళీ అది వస్తుందేమోగదా ఇంట్లోకి?"

"తోటలో దాని నేస్తాలున్నాయి గదా, వాటితో కలిసిపోతుంది లెండమ్మా అది"

"ఏదో ఒకటి చేసి, అది ఇంట్లో లేకుండా చెయ్యి"

దాంతో, నిన్ననే ఎవరో వచ్చి ఇచ్చిన చాటంత శుభలేఖను అప్పాయమ్మ దొరకబుచ్చుకుని, గొంగళి పురుగు దగ్గరకు వెళ్లి, వంగి కూర్చుని, "దా అమ్మా, దా. ఈ పల్లకి ఎక్కు, పెళ్లి కొడుకుని తీసికెళ్లినట్లు ఊరేగిస్తూ తీసికెళ్తా" అని గొంగళి పురుగుతో సరసాలు ఆడుతూ, అది ఎటువైపు వెళ్తే అటు, ఎదురుగా ఆ పెళ్లివారి కార్డు

అత్తలూరి నరసింహారావు

పెడుతూ, దాని మీదకి ఎక్కిద్దామని ప్రయత్నిస్తూ వుంది. పెళ్లి కార్డు అడ్డం రాగానే, పెళ్లి ఇష్టం లేని దానిలాగా, అది దోవ మార్చేసి మరో వైపుకి గుడుగుడు తిరుగుతూ పోతూ వుంది. ఇలా కాసేపు అయిన తర్వాత, మొత్తానికి అది పెళ్లికార్డు మీదకి ఇష్టం లేకుండానే ఎక్కింది. ఇంక సందు దొరికింది గదా అని, మళ్లీ అది ఎక్కడా కిందికి దొర్లి పడిపోకుండా, మా అప్పాయమ్మ దాన్ని ముందు వైపుకి తీసికెళ్లి విసురుగా విసిరేసింది. అది ఎక్కడ పడిందో ఎవరికీ తెలియలేదు.

ఈ హడావుడికి మా అత్తయ్య, మావయ్య వాళ్ల గది నుంచి బయటకు వచ్చారు.

ఆహా, సరైన సమయానికి భలే శ్రోతలు దొరికారన్న పరవశంలో, చెయ్యాల్సిన మా పనులన్నీ మర్చిపోయి నేనూ, అప్పాయమ్మా ఎవరెవరి వర్ణనా ప్రావీణ్యాన్నిబట్టి, అప్పుడు జరిగింది, మీడియా వాళ్ల వార్తల్లా మసాలా మిళాయించి మరీ వాళ్లిద్దరికీ చెప్పాం.

దాంతో, "ఏమిటో ఈ గొంగళి పురుగులు! ఇంకా వున్నాయా ఈ కాలంలో కూడా?" అంటూ ఆశ్చర్యాన్ని మాటల్లో వ్యక్తం చేశారు ఇద్దరూ ఏక రాగంతో.

"ఈ కాలంలో కూడా అవినీతిపరులున్నారా అని ఆశ్చర్యపోయినట్టు వుంది మీ ఆశ్చర్యం చూస్తే" అని అన్నాను మహా తెలివిగా.

"మా చిన్నప్పుడు మా వూళ్లో ములగ చెట్లకి పట్టేవి ఇవి. అప్పుడు ఏం చేసేవాళ్ళమో ఇప్పుడు గుర్తుకురావటం లేదు" అని ఇద్దరూ పాపం శక్తి వంచన లేకుండా వాపోయారు.

"ఇప్పుడు అన్ని చెట్లకీ పడుతున్నాయండీ తాతగారూ" అని ఇంకా పని అందుకోకుండా అక్కడే వుండి మాట అందుకుంది అప్పాయమ్మ.

"అసలు చెట్లు ఎక్కడ వున్నాయి ఈ నగరంలో, పురుగులు పుట్టటానికి" అని బోలెడు ఆశ్చర్యపోయారు మా మావయ్య.

"మన ఇంటి ముందు తోటలో చెట్లు వున్నాయి గదండీ" అని అన్నాను సాగదీస్తూ.

"అమ్మా, తోటలో పూలచెట్లు కూడా చెట్లేనా? అవి కుండీ సైజు చెట్లమ్మా. చెట్లంటే నా వుద్దేశంలో వృక్షాలమ్మా వృక్షాలు. అవెక్కడ వున్నాయి ఈ వూళ్లో?"

"మనకి వృక్షాలు లేకపోయినా చెట్లు వున్నాయి గదా మావయ్యా"

"అవి చెట్లు కాదమ్మా, పూల మొక్కలు"

"అవైనా వున్నాయిగదా, పచ్చగా"

"అమ్మా, చెట్లు, వృక్షాల నీడలో మనిషి బతుకు వుండాలమ్మా. మనిషి నీడలో మొక్కల బతుకు వుండకూడదు. మనిషి మనుగడ చెట్లు, వృక్షాల మధ్యనేనమ్మా పచ్చగా వుండేది. అది లేకే ఇలా మగ్గిపోతున్నాం – అందుకే అటు చెట్లు, ఇటు మనుషులు పచ్చగా లేరమ్మా"

"ఏవిటో మావయ్యా, అర్థం అయీ అవనట్టు వుంది"

"ఏమీ లేదమ్మా, చెట్టు వున్న చోట పురుగూ వుంటుంది"

"అయితే, పురుగు బదులు పువ్వు వుండొచ్చు గదా!"

"ఆయా సమయాల్ని బట్టి పువ్వూ వుంటుంది, పురుగూ వుంటుంది"

"అబ్బ, ఈ పురుగుల్ని మాత్రం భరించలేం మావయ్యా"

"ఆ! అమ్మా! గుర్తుకు వచ్చింది. మా చిన్నప్పుడు మా వూళ్లో ఈ గొంగళ్లు పట్టినప్పుడు ములగ చెట్టును దులిపితే అవి కిందపడేవి. అప్పుడు రెండు పెంకుముక్కల్ని తీసుకుని, ఆ రెండింటి మధ్యా వేసి నలిపేసేవాళ్లం. ఆ తర్వాత్తర్వాత ఒక గెడ కర్రకి పాత గుడ్డపీలికని కట్టి, దాన్ని కిరసనాయిల్లో ముంచి అగ్గిపుల్ల వెలిగించి చెట్టు కొమ్మల్లో తిప్పితే టపటపా గొంగళ్లు కిందపడేవేగాని చచ్చేవి కావు. అప్పుడు మళ్లీ చిల్లపెంకుల్తో, చిన్న రాళ్ళతో తీసుకుని పురుగుల్ని నేలలోకి అదిమేసేవాళ్లం. ఇప్పుడు ఏవేవో పురుగు మందులు వచ్చి నట్టున్నాయి. వాటి వివరాలు నాకు తెలియదు" అని మా మావయ్య ముగించారు.

"అవునమ్మా! కొందరు అలాగే కిరసనాయిల వైద్యం చెయ్యటం నాకూ తెలుసు" అని మా అప్పాయమ్మ ముక్తాయించింది.

✪ ✪ ✪

సాయంత్రానికి నేను ఆఫీసరు పాత్రని ఆఫీసులోనే వదిలేసి యధావిధిగా ఇంటికి వచ్చేశాను. వచ్చీ రావడంతోనే నా యజమాని పాత్రలో దూరిపోయి బాధ్యతలు స్వీకరించాను. కానీ ఈ రోజు ఆఫీసులో జరిగిన సంఘటన వల్ల మానసికంగా కుదేలయిపోయి వున్నాను.

మాపై అధికారి ఒకడు లంచం మేస్తూ రెడ్ హాండెడ్‌గా దొరికిపోయాడు. దాంతో మా సంస్థకి, మాకూ తలవంపులు తెచ్చాడు. పత్రికల వాళ్లు, టీవీల వాళ్లు చేసిన హంగామాతో మేం బజారున పడ్డాం. ఇంకా, దొరికిన ఆ అధికారి ఇదంతా ప్రత్యర్థుల కుట్ర అని, తను నిజాయితీపరుడ్ని అనే పాచి మాటల్ని అడ్డంగా మీడియా వాళ్లతో మాట్లాడటంతో మేం తలకాయలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియక లోపల్లోపలే సిగ్గుపడ్డాం. ఇలాంటి అన్ని రకాల చీడ పురుగులూ, అన్ని సంస్థల్లోనూ రోజూ నిఘా సంస్థలకి దొరికిపోతూనే వున్నారు. మీడియాలో వీళ్ల వెధవ మొహాలు, కూడబెట్టిన వివరాలు చిలువలు పలువలుగా వస్తూనే వున్నాయి. ఇలా సిగ్గులేని అవినీతి సమాజం బట్టబయలవుతూనే వుంది. కానీ నీతి సమాజం మాత్రం నిర్లిప్తంగా, నీతి వాక్యాలు చప్పరిస్తూ, అవినీతిపరుల్ని బహిష్కరించకుండా చూసీ చూడనట్టు నటిస్తోంది. ఈ నటనలో నేనూ ఓ నటుడ్నే కాబోలు. అందువల్ల ఈ చీడపురుగుల గురించి తెగ మనోవేదన పడిపోయి, మా తోటలో వున్న గొంగళి పురుగుల గురించి మర్చే

(మిగతా భాగం పత్రికలో చదవండి)




బాపు బొమ్మల కథలు : బాపు-రమణ:
1/4 డెమీ: 464 పేజీలు : వెల. రు. 495/- US $ 60 మాత్రమే!
పుస్తకం ఖరీదు డిడి/యం.ఓ. ద్వారా పంపిన వారికి,
ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టులో పంపగలము.

వాహిని బుక్ ట్రస్ట్

DD to be drawn in favour of "VAHINI BOOK TRUST"
payable at "HYDERABAD" and sent to :
VAHINI BOOK TRUST,
H.No. 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044




పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గార్ల ముందుమాటలతో – 1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం!
'ఒకే ఒక్క మిథునం' పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!
10 కాపీలూ ₹ 300/–లకే లభ్యం! ఎమ్.ఓ./మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ₹ 300/– పంపితే, ఖర్చులు భరించి రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. V.P.P. పద్ధతి లేదు!
Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad" and sent to : Vahini Book Trust, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044

వాహిని బుక్ ట్రస్ట్

"యత్ర నారీ వాక్ ఇల్లు"

ఇం.నెం. 1-9-286/2/P - ([illegible])
విద్యానగర్ - హైదరాబాద్ - 500044

# మిథునం

## శ్రీరమణ

రచన
ఇంటింటి పత్రిక




ఈ అపురూప పుస్తకానికి ఊహించిన విధంగానే అనూహ్య స్పందన లభిస్తోంది. కొందరు సాహితీప్రియులైతే షష్టిపూర్తి, వివాహాది శుభకార్యాల సందర్భంగా (బంధుమిత్రులకు శుభలేఖలతోనూ, శభకార్యం రోజునా బహుమతిగా అంజేయడానికి) వందల సంఖ్యలో కొనుగోలు చేసారు - చేస్తున్నారు. ఇలా భారీ సంఖ్యలో ఈ పుస్తకం కావాల్సిన వారు శుభకార్యానికి కనీసం వారం పది రోజుల ముందుగా ఫోన్ (040 - 2707 1500) ద్వారా తెలియజేస్తే సకాలంలో అందజేయడానికి సులువుగా ఉంటుంది.